Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

THE ANDHRA PRADESH GAZETTE

PART IV-A EXTRAORDINARY

PUBLISHED BY AUTHORITY

No. 6 ] AMARAVATI, TUESDAY, 22nd MARCH, 2022.

## ANDHRA PRADESH BILLS
## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 22nd March, 2022.

## L. A. Bill No. 6 of 2022

**A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH LABOUR WELFARE FUND ACT, 1987.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventy Third Year of the Republic of India, as follows :-

1. (1) This Act may be called the Andhra Pradesh Labour Welfare Fund (Amendment) Act, 2022. Short title and Commencement.

(2) It shall come into force on such date as the State Government may, by notification, in the Andhra Pradesh Gazette, appoint.

2. In the Andhra Pradesh Labour Welfare Fund Act, 1987 in section 4, in sub-section (3), in clause (b), after sub-clause (i), the following shall be inserted namely,- Amendment of Section 4. Act No.34 of 1987

"(i-A) Vice-Chairman;"

## STATEMENT OF OBJECTS AND REASONS

The Andhra Pradesh Labour Welfare Fund Act was enacted in 1987. According to the said Act, the Government established a Board as "Andhra Pradesh Labour Welfare Board" for the purpose of administering the Fund and to carry on such other functions as are assigned to the Board by or under this Act.

In order to improve the functioning of the Andhra Pradesh Labour Welfare Board, it is proposed to create Vice Chairman as a member in Andhra Pradesh Labour Welfare Board for the benefit of workers so as to deliver all welfare schemes of the Board to the end beneficiary in more transparent manner.

As per section 4 of the Andhra Pradesh Labour Welfare Fund Act, 1987, there is no post of Vice-Chairman as Member in Andhra Pradesh Labour Welfare Board. Therefore it is necessary to amend section 4 of the Andhra Pradesh Labour Welfare Fund Act, 1987.

Accordingly, it has been decided to amend the Andhra Pradesh Labour Welfare Fund Act, 1987.

The Bill seeks to achieve the above decision.

**GUMMANUR JAYARAM,**
MINISTER FOR LABOUR, FACTORIES, BOILERS
AND INSURANCE MEDICAL SERVICES

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clause 1 (2) of the Bill authorize the Government to issue notifications in respect of the matters specified therein and generally to carry out the purposes of the Act.

As such notifications issued, which are intended to cover matters mostly of procedural in capture are to be laid on the Table of the both Houses of the State Legislature and will be subject to any modifications made by the Legislature.

The above provisions of the Bill regarding delegated legislation are thus of normal type and mainly intended to cover matters of procedure.

**GUMMANUR JAYARAM,**
MINISTER FOR LABOUR, FACTORIES, BOILERS
AND INSURANCE MEDICAL SERVICES

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

The Andhra Pradesh Labour Welfare Fund (Amendment) Bill, 2022, after it is passed by the Legislature of the State, may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**GUMMANUR JAYARAM,**
MINISTER FOR LABOUR, FACTORIES, BOILERS
AND INSURANCE MEDICAL SERVICES

**K. RAJA KUMAR,**
Secretary to State Legislature (I/c).

**ఆంధ్రప్రదేశ్ బిల్లులు**

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ**

**ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో**

**2022, మార్చి నెల, 22వ తేదీన ప్రవేశపెట్టబడినది.**

## 2022లోని 6వ శాసనసభ బిల్లు

ఆంధ్రప్రదేశ్ కార్మిక సంక్షేమ నిధి చట్టము, 1987ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.

భారత ప్రజారాజ్యపు డెబ్బై మూడవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

సంగ్రహనామము మరియు ప్రారంభము.

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ కార్మిక సంక్షేమ నిధి (సవరణ) చట్టము, 2022 అని పేర్కొనవచ్చును.

(2) ఇది, రాష్ట్ర ప్రభుత్వము ఆంధ్రప్రదేశ్ గెజెట్‌లో అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి రావలెను.

4వ పరిచ్ఛేదమునకు సవరణ.
1987లోని 34వ చట్టము.

2. ఆంధ్రప్రదేశ్ కార్మిక సంక్షేమ నిధి చట్టము, 1987లో, 4వ పరిచ్ఛేదములోని ఉప-పరిచ్ఛేదము (3)లో గల, ఖండము (బి)లోని ఉప-ఖండము (i) తరువాత, ఈ క్రింది దానిని చొప్పించవలెను, అదేదనగా,-

"(i-ఏ) వైస్-ఛైర్మన్;"

## ఉద్దేశాలు-కారణాలు

ఆంధ్రప్రదేశ్ కార్మిక సంక్షేమ నిధి చట్టమును 1987లో చేయడమయింది. సదరు చట్టము ప్రకారము నిధి నిర్వహణ మరియు ఈ చట్టము ప్రకారము బోర్డుకు అప్పగించిన అట్టి ఇతర కృత్యములను కొనసాగించే నిమిత్తము "ఆంధ్రప్రదేశ్ కార్మిక సంక్షేమ బోర్డు"గా ప్రభుత్వము ఒక బోర్డును ఏర్పాటు చేసింది.

ఆంధ్రప్రదేశ్ కార్మిక సంక్షేమ బోర్డు యొక్క పనితీరును మెరుగుపరిచే నిమిత్తం బోర్డు యొక్క సంక్షేమ పథకాలన్నింటిని చివరి లబ్ధిదారు వరకు మరింత పారదర్శక పద్ధతిలో అందించడానికిగాను, కార్మికుల ప్రయోజనం కోసం ఆంధ్రప్రదేశ్ కార్మిక సంక్షేమ బోర్డులో సభ్యునిగా, వైస్-ఛైర్మన్‌ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించడమయింది.

ఆంధ్రప్రదేశ్ కార్మిక సంక్షేమ నిధి చట్టము, 1987లోని 4వ పరిచ్ఛేదము ప్రకారము ఆంధ్రప్రదేశ్ కార్మిక సంక్షేమ బోర్డులో సభ్యునిగా వైస్-ఛైర్మన్ పదవి లేదు. అందువలన, ఆంధ్రప్రదేశ్ కార్మిక సంక్షేమ నిధి చట్టము, 1987లోని 4వ పరిచ్ఛేదమును సవరించవలసిన అవసరమున్నది.

తదనుసారంగా, ఆంధ్రప్రదేశ్ కార్మిక సంక్షేమ నిధి చట్టము, 1987ను సవరించాలని నిర్ణయించడమైనది.

ఈ బిల్లు పై నిర్ణయాన్ని అమలు చేయాలని ఉద్దేశిస్తున్నది.

గుమ్మనూరు జయరాం,
కార్మిక, ఫ్యాక్టరీలు, బాయిలర్లు మరియు
కార్మిక బీమా వైద్య సేవల శాఖ మంత్రి.

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ

బిల్లులోని ఖండము 1 (2) వాటిలో నిర్దిష్టపరచబడిన విషయాలకు సంబంధించి అధిసూచనలు జారీచేయుటకు మరియు సాధారణముగా చట్టపు ప్రయోజనములను నెరవేర్చుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమునిస్తున్నది.

ఆ విధంగా జారీచేయబడినట్టి అధిసూచనలు చాలావరకు ప్రక్రియాపరమైన విషయాలకు ఉద్దేశించినవే. వాటిని రాష్ట్ర శాసనమండలి ఉభయ సదనముల సమక్షమున ఉంచవలెను మరియు అవి శాసనమండలి చేయు ఏవేని మార్పులకులోనై ఉండును.

కనుక, ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన బిల్లులోని పై నిబంధనలు సాధారణమైనవి మరియు ప్రధానంగా ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశించబడినవి.

గుమ్మనూరు జయరాం,
కార్మిక, ఫ్యాక్టరీలు, బాయిలర్లు మరియు
కార్మిక బీమా వైద్య సేవల శాఖ మంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ కార్మిక సంక్షేమ నిధి (సవరణ) బిల్లు, 2022ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

గుమ్మనూరు జయరాం,
కార్మిక, ఫ్యాక్టరీలు, బాయిలర్లు మరియు
కార్మిక బీమా వైద్య సేవల శాఖ మంత్రి.

కె. రాజకుమార్,
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి (ఐ/సి).

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.